ప్రజాశక్తి

శనివారం 25 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

నెల్లూరులో ఉవ్వెత్తున ప్రజా ఉద్యమాలు..!

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రత్యేక చరిత్ర ఉంది. బ్రిటీష్ ప్రభుత్వం నిరంకుశ విధానాలను ఒకవైపు తిప్పికొడుతూ, మరోవైపు దోపిడికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేస్తూ ఎన్నో పోరాటాలను నిర్వహించారు. కార్మికులు, కర్షకులు, పేద, మధ్యతరగతి జనం కోసం ఎందరో ఉద్యమకారులు నిరంతరం పోరాటాలు చేశారు. జిల్లాలో జరిగిన వ్యవసాయ కూలి రేట్లు పోరాటం రాష్ట్ర చరిత్రలోనే నిలిచిపోయింది. భూ పోరాటంలోనూ పేదలకు పది వేల ఎకరాలు భూమి పంపిణీ చేశారు. ప్రస్తుతం దేశంలోనే అత్యంత కీలకంగా ఉన్న వ్యవసాయ కార్మిక సంఘం ఇక్కడే పురుడు పోసుకుంది. నిర్బంధాల నెదుర్కొం టూ సాగిన ఎన్నో పోరాటాలకు సింహపురి వేదికగా నిలిచింది.

కర్షక, కార్మిక పోరాటాలకు పెద్దపీట

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

1933-34 సంవత్సరం పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో వ్యవసాయ కార్మికులను ఏకం చేశారు. విడవలూరు మండలం, అలగానిపాడు సుందరయ్య సొంత గ్రామం. "అలగానిపాడు వ్యవసాయ కూలీ సంరక్షణ సంఘం" ఏర్పాటు చేశారు. 1937 ఆగస్టు 1న అప్పటి కాంగ్రెస్ నాయకులు వెన్నెలకంటి రాఘవయ్య చొరవతో సంఘం ఏర్పడింది. దీనికి ఎంఎన్ రాయ్ అధ్యక్షత వహించారు. నెల్లూరు జిల్లాకు చెందిన అనేక మంది వ్యక్తులు సభ్యులుగా చేరారు. 1938లో జులైలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కూలీలపై ఒక తీర్మానం చేసింది. అప్పట్లో భూస్వాములతో పోరాడి వ్యవసాయ కార్మికులు కూలీ రేట్లు కమ్యూనిస్టుపార్టీ అధ్యర్యంలో సాధించుకున్నారు. 1938లో కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు బస్వారెడ్డి శంకరయ్య తదితరులు నెల్లూరు,. కోవూరు, విడవలూరులో సమ్మె ప్రారంభించారు. వ్యవసాయ కార్మికులకు రోజు కూలీ ముంతకు తగ్గరాదని, పాలేర్లకు రెండు తూముల నెలసరి బత్తా, పెట్టుబడి ఇవ్వాలని, పశువులు కాసేవారికి ఇళ్లలో పనిచేసేవారికి పెట్టుబడి పెంచాలని, పాలేర్లకు నెలకు 2 రోజులు సెలవులు ఇవ్వాలని, పొలం కంచెలలో పేదలు పశువులు మేపు కోవాలని,

ధర్నాలో మాట్లాడుతున్న వ్య.కా.స జిల్లా కార్యదర్శి పుల్లయ్య (ఫైల్)

అడవుల నుంచి కూలీలను కట్టెలు తెచ్చు కోవాలనే డిమాండ్లతో 14 రోజులు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మె అప్పట్లో వ్యవసాయ కూలీలపై పెద్ద ప్రభావమే చూపింది. నెల్లూరు, ఫైనాపురం, వమావిండి వ్రాడి, ఇందు కూరుపేట, టిపి గూడూరు గ్రామాల్లో సుమారు 3వేల మంది వ్యవసాయ కూలీలు 1938 జూలై, ఆగస్టులలో సమ్మె చేశారు. ఉవ్వెత్తిన సాగిన ఈ సమ్మెలో భూ స్వాములు రాజీకి రాక తప్పలేదు. ఇది ఆరోజు కమ్యూనిస్టులు ఇతర నేతలు కలిసి చేసిన పెద్ద పోరాటంగా

▶ 2లో

ఎర్రదండు కవాతు..!

నగరవాసులకు కనువిందు - నగారా మోగించిన 'విఎస్ఆర్'

ప్రజాశక్తి-నెల్లూరు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఎర్రదండు కవాతు నిర్వహించింది. ఎర్రచొక్కా, ఎర్రచీర, చేతిలో పార్టీ పతాకాలతో క్రమశిక్షణాయుతంగా నిర్వహించిన కవాతు నగర వాసులను ప్రత్యేకంగా ఆకర్షించింది. శుక్రవారం స్థానిక విఆర్సి మైదానంలో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నగారాను మోగించి కవాతును ప్రారంభించారు. ముందుగా విఆర్సి క్రీడా మైదానంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల వందనాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి

నగరా మోగిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి 'విఎస్ఆర్'

నెల్లూరులో కవాతు నిర్వహిస్తున్న రెడ్ షర్ట్ వలంటీర్లు

శ్రీనివాసరావు స్వీకరించారు. కవాతు విఆర్సి క్రీడా మైదానం నుంచి అంబేద్కర్ విగ్రహం,గాంధీబొమ్మ,తిరిగి విఆర్సి క్రీడా మైదానం వరకు నిర్వహించారు. ఈ సందర్భముగా వి. శ్రీనివాసరావు మ్లాడుతుతూ .నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం ఆంధ్రప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో సింహపురి గడ్డపై నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సింహపురి గడ్డ అనేక ప్రజా ఉద్యమాలకు పురుడు పోసి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు స్ఫూర్తిగా నిలిచినదన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన సింహపురిపై ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. యువత మహిళలు అధిక సంఖ్యలో మహాసభలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఉపయోగపడే ఒక ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని,ప్రజా పోరాటాలను మహాసభలలో చర్చించి రూపొందించబోతున్నామన్నారు. జిల్లాలో వ్యవసాయ,కార్మిక, రైతాంగ కార్మిక

▶ 2లో

నెల్లూరులో కమ్యూనిస్టులకు ఘనమైన చరిత్ర ▶ 5లో

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రచార జాతా ▶ 8లో

బాలికల సంరక్షణకు చర్యలు ▶ 2లో

ఘరానా దొంగ అరెస్టు ▶ 7లో

అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు..

ప్రజాశక్తి -కొడవలూరు

మోడీ సాకారంతో ఈవిఎంలు తో గెలిచి కళ్ల నెత్తికెక్కి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీల బతుకులతో ఆటలాడు కుంటున్నారని మాజీ మంత్రివర్యులు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మండలంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. అధికారం శాశ్వతం కాదని ప్రజలు అభిమానం దేవుని ఆశీర్వాదం ఉంటే విజయం వరిస్తుందన్నారు. అధికారం ఉందని ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం అన్యాయం అన్నారు. వైసీపీ కార్యకర్తలని ప్రజా ప్రతినిధులను ఇబ్బంది పెట్టిన ఏ అధికారులు వదిలిపెట్టమన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుందన్నారు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పాలను అస్తవ్యస్తం చేస్తున్నారని

ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

దుయ్యబట్టారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి తిరిగి చెల్లిస్తామన్నారు. అక్రమ కేసులకు బెదిరిపోమన్నారు. ఇప్పటికే 10 కేసులు అక్రమంగా నమోదు చేశారు వందకి పైన నమోదు చేసిన కానీ నేను భయపడను అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అచ్యుత్ రెడ్డి, నవీన్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, కొండ శ్రీనివాసులు రెడ్డి, శేషగిరిరావు, మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు.

లాటరీ ద్వారా ఎంపిక షాపులు కేటాయిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

గీత కార్మికులకు మద్యం షాపులు కేటాయింపు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్లు గీత కార్మికుల సంక్షేమార్ధం జిల్లాలో వారికి ప్రత్యేకంగా 18 మద్యం షాపులు కేటాయించినట్టు కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో జిల్లాకు మంజూరైన 18 షాపులకు కల్లు గీత కార్మికుల్లోని ఉప కులాలకు షాపులను లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ కేటాయించారు. ఈ లాటరీ లో గమళ్ల కులానికి 4, గౌండ్ల కులానికి 1, గౌడ కులానికి 7, గౌడ్ కులానికి 6 కేటాయించారు. కల్లు గీత కార్మికుల సంక్షేమ సమితి నాయకుల పరిశీలనలో పూర్తి పారదర్శకంగా లాటరీ నిర్వహించారు. ఈజిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం వారికోసమే జిల్లాలో ప్రత్యేకంగా మద్యం షాపులు కేటాయిం చారన్నారు. ఆయా సామాజికవర్గాల్లోని ఉప కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులు కేటాయించినట్లుతెలిపారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి శ్రీనివాసరావు, జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బిసి కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి ఉన్నారు.

అవినీతికి ప్రసన్న కొమ్ముకాస్తున్నారు ..

టిడిపి నేతల ధ్వజం

ప్రజాశక్తి-కొడవలూరు

మాజీ కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అవినీతికి కొమ్ము కాస్తున్నారని టిడిపి నాయకులు ధ్వజమైత్తారు. శుక్రవారం కొడవలూరులో ఆపార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి సైతం పచ్చ కండువా కప్పుకునేందుకు రెడీగా ఉన్నారన్నారు . ఏ మాట్లాడాలో తెలియని కన్ఫ్యూజన్ లో కోవూరు నియోజకవర్గాన్ని ఉద్దేశించి అవినీతి రహిత అనబోయి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి అనేశారన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో అడుగు పెట్టనీయని ప్రసన్న తరపున మాజీ మంత్రి కాకాణి వకాల్తా పుచ్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. దాదాపు 8 వేల మందికి ఉచితంగా కేన్సర్ పరీక్షలు 100 మందికి పైగా దివ్యాంగులకు

కొడవలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నేతలు

ఉచితంగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు ఇచ్చిన ప్రశాంతి రెడ్డిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. టిడిపి నాయకులు బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రసన్న పాలనలో అవినీతిలో టాప్ రేటింగ్లోని కోవూరు నియోజకవర్గం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక అవినీతి రహితంగా మారిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చెబుతున్న మాటలు వింటుంటే తన హయాంలో జరిగిన అవినీతి గురించి తానే చెబుతున్నట్టు వుందన్నారు. 151 నుంచి 11 స్థానాలకు దిగజారిన టిడిపి వైసిపి

▶ 2లో

ఎర్రదండు కవాతు..!

మొదటి పేజీ తరువాయి

పోరాటాలు అనేక సామాజిక ఉద్యమాలు సిపిఎం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఫిబ్రవరి 3వ తేదీ ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుండి మహాప్రదర్శన వి ఆర్ సి గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, అజయ్ కుమార్, గోపాల్, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు,షేక్. మస్తాన్‌బీ, పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ,షేక్ రషీద్, మూలం ప్రసాద్, కత్తి పద్మ, ఎం.చిరంజీవి, కె.చెంగయ్య, కె.ఏమేలు, అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, ఆవుల పెంచలయ్య, షేక్.జాఫర్,పి. వేణు, శాఖా కార్యదర్శులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు : ప్రభుత్వ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు సూచన మేరకు ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌లో బ్లడ్ పాకెట్స్ సంఖ్య పెంచే విధంగా గాయత్రి కాలేజీ కరస్పాండెంట్ సిహెచ్ రామకష్ణ సహకారంతో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గాయత్రీ కాలేజ్ లో కందుకూరు ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు.డాక్టర్ షాజుద్దీన్ మాట్లాడుతూ కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో గైనిక్ ఆపరేషన్లు జరుగుతుండగా బ్లడ్ ప్యాకెట్స్ కోసం ఒంగోలు, కావలి బ్లడ్ బ్యాంక్స్‌కు వెళ్లకుండా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సూచన మేరకు కందుకూరు ప్రభుత్వాసుపత్రి నందు రక్త నిలువలు సంఖ్యా పెంచే విధంగా క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్‌నకు సహకరించిన కాలేజీకి కరస్పాండెంట్ సిహెచ్ రామకష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఆ కాలేజ్ డైరెక్టర్ భరద్వాజ్ తో సహా 30 మంది రక్తదానం చేశారు. ఆసుపత్రి సిబ్బంది శ్రీలత,రామారావు, ఆదామ్, సుకుమార్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ గీతా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సంస్కృతి స్కూల్ వేదికగా మనోహర్ రెడ్డి టాలెంట్ టెస్ట్ నియోజకవర్గ స్థాయి ఎగ్జామ్ అపస్మా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. వివిధ పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ఎగ్జామ్ అబ్జర్వర్సగా కావలి నియోజక వర్గం నుంచి మజహార్, వెంకట్రావు విచ్చేశారు. కందుకూరు నియోజకవర్గం ప్రెసిడెంట్ రామారావు,సెక్రెటరీ సాయిబాబు కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ప్రథమ స్థానంలో ఎస్‌కె హీన (నాగర్జున పబ్లిక్ స్కూల్),ద్వితీయ స్థానంలో కె జశ్వంత్ (శ్రీ సంస్కృతి స్కూల్),తతీయ స్థానంలో ఎ వర్ష (సిద్దార్థ స్కూల్) విజయం సాధించారు.

అవినీతికి ప్రసన్న కొమ్ముకాస్తున్నారు ..

మొదటి పేజీ తరువాయి

నాయకులకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సాగునీటి కాలువలలో పూడికలు తీయించక పోయి ఉంటే ఇటీవల పడ్డ భారీ వర్షాలకు తమ పంట పొలాలు నీట మునిగేవి అన్న వైసిపి సర్పంచులు విడవలూరు మండల సమావేశంలో అన్న మాటలను గుర్తు చేశారు. నిజాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్లకు సూచించారు టిడిపి సీనియర్ నాయకులు కరకట్ట మల్లికార్జున గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి కూడా భయపడే పరిస్థితిని ఆయన గుర్తు చేశారు. మూడేళ్ళ క్రితం ఎంపిటిసి ఎన్నికలలో ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అరాచకాలు ప్రజలు మరిచిపోలేదన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే ప్రజలు చెప్పులతో తరిమి తరిమి కొడతారన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని అధికారులను దుర్భాషలాడడం మానుకోవాలన్నారు. కోవూరు టిడిపి అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ 16 నెలలు జైల్లో గడిపిన దొంగ నాయకత్వంలోని నాయకులందురు దొంగలేనన్నారు. మాజీ మంత్రి కాకాణిని ఉద్దేశించి కోర్టులో ఫైళ్ల దొంగన్నారు. వైసిపి పాలనలో గ్రావెల్ దొంగలు, గంజాయి దొంగలు ఏకంగా అసాంఘిక శక్తులు రాజ్యమేలాయన్నారు. నిజాయతీ పరులైన అధికారులు, నాయకులపై నోరు పారేసుకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సివస్తుందని హెచ్చరించారు. కారుకూతలు కూస్తే ప్రజలు బుద్దిచెబుతారని తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం : డిఇఒ

ప్రజాశక్తి - లింగసముద్రం

పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసినప్పుడే విద్యార్థుల నుంచి మెరుగైన ఫలితాలు వస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.బాలాజీ రావు పేర్కొన్నారు. లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు.1996 నుంచి 2002 వరకు ఇదే పాఠశాలలో డిఇఒ గణిత ఉపాధ్యాయులుగా పనిచేశారు.ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు.దాతల సహకారంతో పాఠశాలలో జరిగిన అభివద్ధి గురించి పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు వివరించారు. ఇటీవల పాఠశాల ఆవరణంలో లక్షా 70 వేలతో 1997-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్మించిన సైకిల్ స్టాండ్ ను పరిశీలించిన ఆయన పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.అనంతరం ఆయన పాఠశాల ఉపాధ్యాయ బందంతో సమావేశమయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉన్నప్పటికీ లింగసముద్రం హై స్కూల్ తనకు ప్రత్యేకమైనదన్నారు. తాను మొదటిసారి ఉద్యోగంలో చేరింది ఈ పాఠశాలలోనే అని గుర్తు చేశారు. పదవ తరగతి విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఇఒను ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, ఉపాధ్యా యులు సన్మానించారు.ఎంఇఒ-2 శివకుమార్ సిఆర్‌పిలు రాము, ఆశీర్వాదం, నరసింహారావు ఉన్నారు.

విద్యార్థులకు బోధిస్తున్న డిఇఒ

నెల్లూరులో ఉవ్వెత్తున ప్రజా ఉద్యమాలు..!

మొదటి పేజీ తరువాయి

చెప్పొచ్చు. అటు తరువాత రాష్ట్రం, దేశ వ్యాపితంగా వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడి, పెద్ద సంఘంగా ఉంది. ఇందుకు నాంది పలికింది మాత్రం నెల్లూరు జిల్లాలో జరిగిన పోరాటం. కరువు జిల్లాల్లో నెల్లూరు, చిత్తూరు జిల్లాలో ఆకలి యాత్రలు నిర్వహించారు. ప్రభుత్వాలు నిర్వంధాలున్నప్పటికీ కమ్యూనిస్టులు పెద్ద ఎత్తున పోరాటం చేశారు. 1940-41 రాష్ట్రంలోని కృష్ణా, ఉభయ గోదావరి, నెల్లూరు జిల్లాలలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆకలి యాత్రలు నిర్వహించారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో కమ్యూనిస్టులు జైల్లో ఉన్నా ఉద్యమం మాత్రం ఆగలేదు.

ప్రతి రంగంలోనూ కమ్యూనిస్టుల కృషి..!

నెల్లూరు జిల్లాలో జరిగిన ప్రతి ఉద్యమంలోనూ కమ్యూనిస్టులు విశేష కృషి చేశారు. వేగూరు గ్రామంలో కూలీలు సమ్మె చేశారు. దాదాపు మూడు నెలలు చేశారు. రైతాంగంలోనూ కమ్యూనిస్టులు (కాంగ్రెస్ సోషలిస్టు పార్టీల్లో) ఉంటూ 1937లో మద్రాసు రాష్ట్రానికి రాజగోపాలాచారీ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. జమీందారి విధానం రద్దు కావాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, 1937లో ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు రైతు రక్షణ యాత్ర నిర్వహించారు. నెల్లూరులోనూ ఘనస్వాగతం పలికి, నేతలు పాల్గొన్నారు. 1931లో రైతు ఉద్యమాలు, జమీందారీ విధానాలకు వ్యతిరేకంగా ఆ రైతు సంఘాలు ఏర్పడ్డాయి. ఇవి అప్పట్లో కాంగ్రెస్ నాయకత్వంలో ఉండేవి. 1934లో కమ్యూనిస్టు పార్టీని నిషేదించారు. గుంటూరు, తెనాలి, నెల్లూరు, బందరు, విజయవాడలో సుందరయ్య, రావి ఆదిశేషయ్య కార్యదర్శులుగా పనిచేశారు. ప్రెస్ వర్కర్స్ 1934లో లక్నోలో ఆలిండియా ప్రెస్ వర్కర్స్ యూనియన్ ఏర్పడింది. 1935లో ముంబయ్, 1936లో మద్రాసు, అఖిత భారత సభలు నిర్వహించారు. నెల్లూరు జిల్లాలోని ఈ సంఘం బాగా పనిచేసిందని చెబుతారు. రైల్వే కార్మిక సంఘం, మున్సిపల్ వర్కర్స్ సంఘం, 1938లో గూడూరు సమీపంలోని మైకా గని కార్మికులతో పోరాటాలు చేశారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - లింగసముద్రం : గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వి నియోగం చేసుకోవాలని మొగిలిచర్ల పశువైద్యశాల జెబిఒ రమణమ్మ చెప్పారు. శుక్రవారం యర్రారెడ్డిపాలెం గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 71 దూడలకి నట్టల నివారణ మందు ఇచ్చారు. 11 గేదెలకి నట్టల నివారణ మందు ఇచ్చారు.గేదెలకి కత్రిమ గర్భదారణ పరీక్షలు నిర్వహించారు. అలాగేచూడి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో యర్రారెడ్డిపాలెం టిడిపి అధ్యక్షులు ఉట్లపల్లి మాధవ సొసైటి ప్రెసిడెం ట్‌బలుసు లింగయ్య,ఉట్లపల్లి బ్రహ్మయ్య, యు.మాల్యాద్రి యు. శ్రీను, యు. వెంక టేశ్వర్లు, చిన్న సుబ్బయ్య,డి మహేంద్ర ఉన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కొండి కందుకురు, కొండము డుసుపాలెం గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు శుక్రవారం నిర్వహించారు. కొండముడు సుపాలెంలో సర్పంచ్ తుమ్మ. కోటేశ్వరమ్మ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉప సర్పంచ్ పొడపాటి. మహేష్ పశువుల బోను ఏర్పాటు చేయుటకు సహకారం అందించారు. దూడలు, గేదలకు డీవర్మింగ్ మందులు, గర్భకోస వ్యాధులు ఉన్న పశువులను, యదకురాని పశువులను పరీక్షించి వాటికి మందులు కత్రిమ గర్భధారణ ఇంజెక్షన్స్, చూడి పరీక్షలు సాధారణ వ్యాధులకు మందులు, ఖనిజ లవణాల మిశ్రమమును పశు పోషకులకు ఉచితంగా అందజేశారు. కందుకూరు పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్ పాల్గొన్నారు. అనంతరం మండల పశు వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్ గేదలను పరీక్షించి మందులు పంపిణీ చేసారు. పశు వైద్య సిబ్బంది ఎస్‌కె వెంకటేశ్వర్లు, జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు సుహాస్,శోభన్ బాబు ,చైతన్య లోకేష్,వేణు, షాజహాన్ , కొండి కందుకూరు గ్రామ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రి, ఈదర అరుణ ఉన్నారు.

లింగసముద్రం మండలంలో..

కందుకూరులో..

28న జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు : ఏపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 28న కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె. మస్తానయ్య తెలిపారు వివరాలకు నెంబర్లకు 98480 50543, 9381455688 సంప్రదించాలన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు : విద్యుత్ తీగా తగిలి పాడి గేదె దుర్మరణం చెందిన సంఘటన గుడ్లూరులోని మిట్టపాలెంలో శుక్రవారం జరిగింది. బత్తుల కోటిలింగం అనే వ్యక్తికి చెందిన చెందిన పాడి గేద సమీప పొలంలో మేత మేస్తూ ఉండగా మేత కోసం ఏర్పాటుచేసిన విద్యుత్తు తీగ తగిలి మతి చెందింది. విద్యుత్ తీగ ఏర్పాటు చేసిన విషయం ఎవరికీ తెలియకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో బాధ్యత రైతుకి లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తనను ఆదుకోవాలని బాధిత రైతు విజ్ఞప్తి చేస్తున్నారు.

జెడ్‌పి సిఇఒ సమీక్ష

ప్రజాశక్తి -సైదాపురం

జెడ్‌పి సిఇఒ విద్యారమ, శుక్రవారం మండలంలో జరుగుతున్నటువంటి ఎమ్మెస్ఎంఈ, సర్వే పీఎసిఎస్, సర్వే లిటరసి, మిస్సింగ్ సిటిజన్, సర్వేలపై వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. అనంతరం వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో జరిగే ఉల్లాస కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం క్యాలెండర్ ఆవి ష్కరించారు. సైదాపురం మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఉన్నారు.

బాలికల సంరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : బాలికలకు బంగారు భవిష్యత్ అందించడం సమాజంలో ప్రతిఒక్కరి బాధ్యతని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సుజాత అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నగరంలోని కస్తూరిదేవి హైస్కూల్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత మాట్లాడుతూ బాలికలు అన్నిరంగాల్లో ఉన్నతంగా రాణించేందుకు లింగవివక్ష లేకుండా అన్ని అవకాశాలను సమానంగా కల్పించాలన్నారు. మహిళా పోలీస్టేషన్ డిఎస్‌పి రామారావు మాట్లాడారు. ఐసిడిఎస్ ఇన్‌చార్చి పిడి అనూరాధ, జిల్లా కార్మికశాఖ అధికారి వెంకటేశ్వరరావు, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటసుబ్బయ్య, ఎంఇవో జానకిరాం, బాలల సంరక్షణ అధికారి సురేష్, సమత, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.సమాజంలోని మహిళలు , బాలికల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి కె.సిహెచ్ రామారావు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఎస్‌పి జి.కష్ణ కాంత్,ఆదేశాల మేరకు నగరంలోని కస్తూరిదేవి ప్రభుత్వ బాలికల హై స్కూల్ మైదానంలో బొల్లినేని, రామచంద్రారెడ్డి, మురళీకష్ణ నర్సింగ్ కాలేజీల విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళ పోలీస్ స్టేషన్ సి.ఐ సి. కష్ణారెడ్డి, ఏహెచ్‌టియు సిబ్బంది వై . శ్రీహరి, డి.సతీష్, కె.ప్రసాద్, టీవీఎస్ రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఒ రజినీ ఆధ్వర్యంలో కందుకూరు కస్తూర్బ గాంధీ పాఠశాలలో పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కోసం బాలికలకు సాధికారత కలిపించడం అనే థీమ్‌నీ ఆధారం చేసుకొని మాట్లాడారు. బాలికలు విద్య,ఆరోగ్యం,ప్రాథమిక హక్కులను కాపాడుకోవాలి రజనీ తెలిపారు. వరల్డ్ విషన్ మేనేజర్ యషియా డ్రాయింగ్ కాంపిటీషన్ పెట్టి బహుమతులు అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్టెల్లా కారుణ్య,డాక్టర్ బ్యూలా గ్రేస్,ప్రిన్సిపాల్ స్వాతీ, పద్మావతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నెల్లూరులో..

డిగ్రీ కళాశాలలో.. కందుకూరు టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, ఎన్.ఎస్.ఎస్ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించిన సభకు అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు బాలికల హక్కులు గురించి వివరించారు. ఇంకా భౌతిక శాస్త్ర అధ్యాపకులు వి.కష్ణశర్మ ,తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. సుజాత, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. నరేష్ రాజా ,మహిళా సాధికారత విభాగాధిపతి షేక్ షానాజ్ బేగం మాట్లాడారు. వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కందుకూరులో..

CHANGE OF NAME

I, **KONDURU RAVEENDRA REDDY,** (Age:48), S/o. **KOTI REDDY,** Resident of 9-3-83/3, Maremmamitta, Kandukur Town, Sri Potti Sriramulu Nellore District, Pin No. 523105, Andhra Pradesh, India, do hereby declared, That my name is wrongly mentioned in my passport No. M3383871 as **KONDURU RAVINDRA REDDY,** instead of **KONDURU RAVEENDRA REDDY.** As per MY ID proofs my name is **KONDURU RAVEENDRA REDDY,** accordingly I am changed my name as **KONDURU RAVEENDRA REDDY**

డాక్యుమెంట్ పోయినది

యామాల శంకర్, S/o **యామాల మస్తానయ్య** అనునాకు చెందిన **5 of - 2008 - Book No. 3.** నెం. గల **వీలునామా ఒరిజినల్ డాక్యుమెంట్ తే.13-01-2025ది.** న నార్త్ జనతాపేటలోని జెరాక్స్ షాప్ కుపోవుచుండగా పోయినది. కావలి బిట్-2. పరిధిలోని స.నెం.1991రు. లోని డోర్.నెం.10-46-2రు. లోని 18 అంకణముల స్థలం లో ఉన్న 3 అంకణముల ఇల్లుకు సంబంధించిన వీలునామాను దొరికిన వారు నాకు చేర్చగలరు.

ఇట్లు,
యామాల శంకర్
సెల్: **9666725488**

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

నా క్లయింట్ అయిన **కొమరగిరి శ్రీలక్ష్మి,** భర్త **మాధవ,** సింగిరిగిరివారి వీధి, వడ్డిపాళెం ఎదురుగా, లత థియేటర్, కావలి, నెల్లూరు జిల్లా ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ **తేది: 1-8-2024** న ఇంటి వద్ద నుండి లత థియేటర్ సెంటర్‌కు **ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు నెం.499/1986** జెరాక్స్ కొరకు తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషకం పొందగలరు.

వి. ధనమ్మ, ఎం.ఎ., బి.ఎల్., బి.ఇ.డి.,
అడ్వకేట్, ఫత్తేఖాన్‌పేట,
సిటీ హైట్స్ అపార్ట్‌మెంట్, నెల్లూరు.
సెల్: **63050 20271**

డాక్యుమెంట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్‌కి చెందిన శ్రీరామ వెంకయ్య కుమారుడు **శ్రీరామ శీతారామయ్య**కు చెందిన ఇంటికి సంబంధించిన **2271/2006** నెంబరు గల రిజిష్టరు డాక్యుమెంటు పోయినది. డాక్యుమెంటును కందుకూరు పోస్టాఫీసు సెంటర్‌కు జెరాక్స్ తీయించుకొని **తే02-01-2025ది** న మోటారు సైకిల్‌పై ఇంటికి వస్తుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకి తెలియజేయగలరు.

ఇట్లు
శ్రీరామ శీతారామయ్య తండ్రి **వెంకయ్య**
కందుకూరు టౌన్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,
సెల్: **9121112524**

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారికోర్టులు
O.S.No.244/2023
చిగిలి శ్రీకాంత్‌రెడ్డి ... Plaintiff / **వాది**
వర్సెస్
వేపకోమ్మ సాయి పద్మశేఖర్
... Defendants/**ప్రతివాది**

To
వేపకోమ్మ సాయి పద్మశేఖర్, తండ్రి లేట్ మాధవరావు, హిందూ, వయస్సు 65 సంIIరాలు, వ్యవసాయం మరియు వ్యాపారం, R/o. దోవరవేమూరు గ్రామం, సైదాపురం మండలం, తిరుపతి జిల్లా.

ప్రతివాది నోటీసు నిమిత్తం

పైన తెలిపబడిన కోర్టు నందు పైవాది ఈ దావాలో చెల్లించవలసిన బాకీ గానూ దావా దాఖలు వేసియున్నారు. ఆ దావా తేది 20.02.2025 వాయిదా వేసి యున్నది. ఆ రోజు 10:30 నిమిషాలకు పై కోర్టు నందు మీరు ప్రత్యక్షంగా కానీ, మీ తరపున న్యాయవాది ద్వారా గానీ హాజరు కావలసింది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు. ఇది కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయడమైనది.

ఇట్లు
కందనూరు వెంకటకృష్ణయ్య
వాది తరపున న్యాయవాది, గూడూరు
సెల్:9440113977

పలుచోట్ల ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

కావలిలో

నెల్లూరులో

ప్రజాశక్తి కోవూరు

కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కోవూరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సీడీపీవో జ్యోతి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ముఖ్యంగా తమ హక్కులను బాధ్యతలను గుర్తించి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు ప్రసన్న, ప్రమీల, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి

ముసునూరు జెడ్‌పి హైస్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవం " ఘనంగా నిర్వహించారు.జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం 8 ,9 ,10,వ తరగతి బాలికలకు బాలికల హక్కుల గురించి చెప్పడం, బాలికలకు స్కిల్స్ డెవలప్మెంట్ గురించి నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్ని గుర్తు చేయడం జరిగింది. నేటి కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం స్థానిక బాధ్యురాలు ఫాతిమా మాట్లాడుతూ ఇంటి నుంచి స్కూలుకు, స్కూల్ నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు ఆడపిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలలోఉపాధ్యాయులు మాటలు శ్రద్ధగా విని నైతిక విలువలు పెంపొం దించుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్ రమా పాల్గొని ఆడపిల్లలకు గట్టిఅవగాహన కలిగిఉండాల న్నారు.కార్యక్రమంలో నూర్జహాన్, సుమయ్య, పర్వీన్, హబీబా, బుష్రా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు

కొండాయ పాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి మాట్లాడుతూ బాలికల సాధికారత, విద్య కోసం ఏర్పాటు చేసిందే నేషనల్ గర్ల్ చైల్డ్ డే. దీని ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాన్ని ప్రతి తల్లిదండ్రులు తెలుసుకోవాలని. వారికి సమాన హక్కులు కల్పించాలని, భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను వెలుగులోకి తీసుకురావడానికి జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, సోమేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి.

నేటిబాలిక ల రేపటి సాధికారతా శిరోమణులు ! అనేస్థాయికి బాలికలు ఎదగాలి " అని పిలుపునిస్తూ, శుక్రవారం కావలి 8 వ వార్డ్ కలుగోలమ్మపేట లోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కావలిఉమెన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు జరిగింది . పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత సమావేశానికిఅధ్యక్షత వహించారు . కావలి ఉమెన్ ఫోర్స్ కార్యక్రమాలను పరిచయం చేస్తూ , నేటి సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉమెన్ ఫోర్స్ సంఘటితంగా ప్రయత్నాలు చేస్తూ ఆడవారికి అండ దండలు కలిగించే కార్యక్రమాలు చేపట్టడం ముదావహ మన్నారు. కార్యక్రమంలో ఉమెన్ ఫోర్స్ నుంచి పర్వీన్, టి.సుజాత, సుమయ్య, హబీబా, బుష్రా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా"శుక్రవారం టి.వి.ఎస్ (తోట. వెంకట శేషయ్య) మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి ఆర్డిఓ ఆఫీసు వద్ద ఉన్న బాలికల వసతి గృహంలో బాలికలకు విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత,పర్యావరణ-పరిరక్షణ,పౌష్టికాహారం, బాల్య వివాహాలు తదితర అంశా లపై అవగాహన సదస్సునిర్వహిం చడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ రమ్య, సి. శారద, జి. కళ్యాణి వసతిగృహబాలికలు అడిగిన సందేహాలను నివత్తి చేస్తూ, బాలికల సర్వతోముఖాభివద్ధికి తగు సూచనలు చేశారు.

ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు మాట్లాడారు.కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు, సెక్రెటరీ గాదిరెడ్డి. హరనాథ్, ముఖ్య అతిథి డాక్టర్. రమ్య, బాలికల వసతి గహ వార్డెన్లు ఒ. మంజుల, టి. సునీత, డి. ప్రసూన, ట్రస్ట్. సభ్యులుసి.శారద,జి.కళ్యాణి, గాదిరెడ్డి. మురళీకష్ణ,ఎస్.కె. జమీర్, మండవ. వెంకటరమణయ్య ,దామిశెట్టి. బాలసురేంద్ర బాబు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్ఐ వీరేంద్ర బాబు పేర్కొన్నారు. ఎస్పి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు, నెల్లూరు రూరల్ డి.,ఎస్,.పి జి. శ్రీనివాస రావు పర్యవేక్షణలో తోటపల్లి గూడూరు ఎస్ఐ వీరేంద్ర బాబు హెల్మెట్ ధరించడంపై శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ప్రాణాలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు. దాంతో ద్విచక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్ఐ సూచించారు హెల్మెట్ ప్రాణానికి రక్షణగా ఉంటుందని వీరేంద్ర బాబు తెలిపారు. రైడర్లు మాత్రమే కాకుండా పిలియన్ రైడర్లు కూడా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ సూచించారు. హెల్మెట్ భారం కాదని అది బాధ్యత అని వీరేంద్ర బాబు తెలిపారు. ఈ నేపథ్యంలో రైడర్‌తో పాటు పిలియన్ రైడర్ కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటించని వారికి రూ.1000 జరిమానా విధించడంతోపాటు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తారని ఎస్ఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధారణపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ ర్యాలీలో పోలీసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరిలో శుక్రవారం సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ ఉమాశంకర్ ల ఆధ్వర్యంలో పోలీసులు, తహశీల్దార్ ఆఫీస్ సెంటర్ నుండి కలిగిరమ్మ గుడి సెంటర్ నుండి స్థానిక ప్రజలతో హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలపై పట్టణంలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు .

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కోవూరు

పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (రిజిస్టర్డ్ నంబర్ 1104) రీజినల్ సెక్రటరీ కొండపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన శుక్రవారం కోవూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నకై సర్వసభ్య సమావేశం కోవూరు బుద్ధి పద్మావతి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్టు కార్మికులు జూనియర్ లైన్ మెన్ గ్రేడ్-2 కార్మికులు, పర్మినెంట్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 12 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన ప్రెసిడెంట్ కరాది అజిత్ కుమార్ రెడ్డి డివిజనల్ సెక్రటరీగా సింగంశెట్టి శ్రీనివాసులు ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా మావిళ్ళ కష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బండి వివేకానంద రెడ్డి, ట్రెజరర్ గా జక్కల మహేష్ ఇంకా పలువురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారునూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ డిఎస్ శివశంకర్ మరియు మల్లికార్జున్ రెడ్డి మరియు శ్రీనివాసు గారు తదితరులు పాల్గొన్నారు. కోవూరు డివిజన్ నూతనంగా ఎన్నుకున్న కమిటీని కోవూరు ఈఈ కి పరిచయం చేయడం జరిగింది ఆ తర్వాత ఈఈ వద్ద కొన్ని సమస్యల మీద మాట్లాడడం జరిగినది ఆ సమస్యలకు సానుకూలంగా స్పందించినారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అద్భుత విజయాలు

ప్రజాశక్తి-అనంతసాగరం: ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి మనోహర్ రెడ్డి మెమోరియల్ టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టుల్లో శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థులు మొదటి పది స్థానాలలో మూడు స్థానాలు సాధించి అద్భుత విజయాలు నమోదు చేసినట్లు కరస్పాండెంట్ జి ప్రభాకర్ తెలిపారు. మొదటి పది స్థానాల్లో విజయం సాధించిన విద్యార్థులు వరుసగా మూడవ స్థానం బి. లహరి నాల్గవ స్థానం కె.వర్షిని ఎనిమిదవ స్థానం సిహెచ్ అనన్య విజయం సాధించారు. విజయం సాధించిన విద్యార్థులకు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ గారు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలోశాంతినికేతన్ విద్యాలయం కరస్పాండెంట్ జి. ప్రభాకర్ డైరెక్టర్ పి.నరసింహులు ప్రధానోపాధ్యాయురాలు ఎం. భువనేశ్వరి,ఉపాధ్యాయులు, అపస్మా నాయకులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొడవలూరు: ఫిబ్రవరి 1,2,3, తేదీల్లో జరుగునున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల బ్రోచర్ను శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆవిష్కరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలోని సిపిఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామాల్లో తిరిగి జన సమీకరణ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోహన్ రావు, నాయకులు గోనె దయాకర్, సీఐటీయూ నాయకులు తలారి నరసింహులు, కే సురేష్, ఎం రాజా, ఎన్ సురేష్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టిక్కర్లు అంటిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

నెల్లూరు జిల్లాలో రెండోసారి జరుగుతున్న సిపిఎం 27వ మహాసభలను ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు నాయబ్ ఆటోలకు స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని పలు ఆటోలకు స్టిక్కర్లను అంటించారు. అనంతరం జిల్లాలో జరిగే 47 సంస్థల తర్వాత రెండోసారి జరుగుతుందని ఈ మహాసభకు రాష్ట్రంలోని ప్రతిఒక్కరూ పాల్గొంటారని నియోజకవర్గంలో ఇంతవరకు పరిష్కారం కానీ ప్రధానమైన సమస్యలపై చర్చ జరిగి పరిష్కారం రూపొందించి ఉద్యమాలకు సిద్ధమవుతామ న్నారు. కావున అన్ని రంగాల నాయకులు కార్మికులు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గంధమహోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ నజర్అలెం షహీద్ స్వామి వారి గంధమహోత్సవాన్ని శుక్రవారం దర్గా కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ గ్రంథమహోత్సవంలో ఆత్మకూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకు న్నారు. నలమూల నుండి భక్తులు గ్రంథ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తమ కోరికలను తీర్చమని షహీద్ బాబాను మొక్కు కున్నారు. నిర్వాహకులు వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రంథమహోత్సవం అనంతరం భక్తులకు బీడాను పంచిపెట్టారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని గంగపాలెం, పొంగూరు, సింగనపల్లి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఎడి డాక్టర్ గురుజయంతి ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల్లో దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలించక పశువులు రోగాల బారినపడి మృత్యువాత పడటంతో రైతు ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. పశువులు దూడలు సన్న జీవాలకు నట్టల నివారణ మందులను ఉచితంగా అందిస్తున్నామని, బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని, పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గొర్రెలు, మేకలకు బొబ్బవ్యాధి నివారణకు టీకాలు ఉచితంగా అందిస్తామన్నారు. పశువులు, గొర్రెలు, మేకలకు ఏదైనా సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కరిస్తామ న్నారు. పశువుల యజమానులు ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

పలుచోట్ల రోడ్డు భద్రతావారోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీలు

మాట్లాడుతున్న సిఐ గంగాధర్

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ప్రపంచంలో కష్టమైన ఉద్యోగం ఏదైనా ఉందంటే అది డ్రైవర్ ఉద్యోగమని, వారు కచ్చితంగా రోడ్డు భద్రతా నియామాలను పాటించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ తెలిపారు. రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీనివాస స్కూల్ ప్రాంగణంలో ప్రయివేట్ స్కూళ్ల బస్సులు, వ్యాన్ డ్రైవర్లకు వివిధ ప్రయివేట్ పాఠశాలల కళాశాలల కరస్పాండెంట్లకు రోడ్డు భద్రత నియమాలపై ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగల మన్నారు. వాహనదారులు ఇంటి నుండి బయటకు వెళ్లే క్రమంలో కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తూ ఉంటారని ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్దదిక్కు కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కాబట్టి వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్‌బెల్టు పెట్టుకోవాలన్నారు. అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని సూచించారు. డిపో మేనేజర్ కరిమున్నీసా మాట్లాడుతూ డ్రైవర్ చాలా అప్రమత్తంగా ఉండాలని చదువు లేకుండా డ్రైవర్ కావచ్చు కానీ డ్రైవర్ కావాలంటే నైపుణ్యం కావాలని కోరుకుంటారని తెలిపారు. అనంతరం సిఐ గంగాధర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు, డిపో మేనేజర్ కరిమున్నిసాను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, అసిస్టెంట్ డిపో మేనేజర్ రాజ్ కుమార్, డ్రైవర్లు విద్యార్థులు, కరస్పాం డెంట్ కోటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

వరికుంటపాడులో..

ప్రజాశక్తి-వరికుంటపాడు : రోడ్డు భద్రత నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలని, బైక్‌పై డ్రైవింగ్ చేసే వారు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ఉదయగిరి సిఐ వెంకట్రావు, వరికుంటపాడు ఎస్ఐ ఎం.రఘునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా ద్విచక్ర వాహనదారులతో కలిసి మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామం నుంచి తోటలచెరువు పల్లి వరకు బైక్‌పై హెల్మెట్‌ను ధరించి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని, రోడ్డు భద్రత నియమావళిని పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో...

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ఎ.సైదులు ఆధ్వర్యంలో జనసేన మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్‌బాషాతో కలసి, అనుమసముద్రం గ్రామం నుంచి ఎఎస్‌పేట నగరాఖాన్ సెంటర్ వరకు, హెల్మెట్లతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని తెలియ జేశారు. ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రవీణ్, హరి, భాను, కోటయ్య, జాకీర్, అక్మల్, ఇమ్రాన్, సద్దాం, శ్రీనివాసులు, మనీ, శ్రీనాథ్, తదితరులున్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సిఐ వెంకట్రావు తమ సిబ్బందితో హెల్మెట్లు ధరించి బైక్‌లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన పట్టణంలో పలు వీధుల్లో ర్యాలితో బస్టాండ్ సెంటర్ కు చేరుకుని మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సర్కిల్ పరిధిలో ప్రతిరోజూ ఒక కార్యక్రమం చేపడుతున్నా మన్నారు. అందులో భాగంగా ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, శీనయ్య ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించామన్నారు.

ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ద్విచక్ర వాహన దారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ నాగార్జున్ రెడ్డి అన్నారు. రోడ్ సేఫ్టీమంత్ కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట నుండి కొత్తూరు వరకు బైకులపై హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా హెల్మెట్ల ర్యాలీ నిర్వహించామన్నారు.

పాఠశాలల్లో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి బిసి తెలుగు, ప్రాథమికోన్నత పాఠశాల బిసిఉర్దూ, వెంకట్రావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో శుక్రవారం ఎంఇఒ- తోట శ్రీనివాసులు ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వచ్చే ఏడాది నుండి అప్‌గ్రేడ్ అవుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉదయగిరి బీసీ ఉర్దూ పాఠశాలను హైస్కూల్ గాను, ప్రాథమిక పాఠశాల ఉదయగిరి బిసి తెలుగు పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా గాను వెంకట్రావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను హై స్కూల్‌గా స్థాయిని పెంచడానికి ప్రతిపాదనలు జిల్లాకు పంపడం జరిగిందన్నారు. అందు లో భాగంగా ముందస్తుగా ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించామని వచ్చే విద్యాసంవత్సరం నుండి హైస్కూల్ గా అప్‌గ్రేడ్ చేయబడుతున్న పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు నూతన బోధన జరిగేందుకు చర్యలు తీసుకోని బోధన జరగాలన్నారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు, స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్ పనులు, కిచెన్ గార్డెన్స్, పాఠశాలల అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆగని అక్రమ మైనింగ్..

- అర్ధరాత్రి బ్లాస్టింగుల భయం గుప్పెట్లో గ్రామాలు
- ప్రజలు ఎదురు తిరిగినా పట్టించుకోని వైనం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో అక్రమ మైనింగులతో అర్ధరాత్రి బ్లాస్టింగులతో అతలాకుతలం అయిపోతుంది. గ్రామస్తులు నిరసన తెలిపినా.. ఎదురు తిరిగినా.. ఉన్నతాధికారులకు, రాజకీయ నాయకులకు సైతం మొరపెట్టుకున్నా.. అక్రమ మైనింగ్ మాత్రం ఆగడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అచ్చం సినిమాను తలపించే విధంగా మైనింగ్ పార్టీ చల రేగిపోతున్నా కూడా ఆపేనాథుడే లేకుండా పోయాడు. ఒకవైపు ప్రభుత్వానికి కోట్లరూపాయల ఆదాయానికి గండి కొడుతూ మరొక వైపు భూగర్భ ఖనిజ సంపదను తరలించుకొని పోతున్నారు. గ్రామానికి చెందిన కొంతమందిని మైనింగ్‌కు సంబంధించిన వ్యక్తి అడ్డువస్తే చంపుతాం అని బెదిరించారంటే మైనింగ్ మాఫియా ఎంతకు తెగించిందో వారి వెనుక ఎవరు ఉన్నారో అర్థం చేసుకోవచ్చని గ్రామస్తులు అంటున్నారు. ఒక గ్రామంలో ఖనిజ సంపద ఉందని గ్రహిస్తే గ్రామస్తుల అనుమతి తీసుకోవాలని, సంబంధిత అధికారులను నివేదికలు సమర్పించి, ప్రజల అభ్యంతరాలు సేకరించాలని ప్రభుత్వం తెలియజేస్తుంది. ప్రజలతో పాటు జంతువులకు సదరు ప్రాంతంలో ఉండే వాతావరణానికి ఇబ్బంది లేదని నివేదికలు వస్తే ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. ప్రభుత్వానికి కూడా ఆదాయం ఉంటుంది. కానీ గ్రామస్తులు పూర్తిగా ఇబ్బంది పడుతున్నా వారు ఒప్పుకోకపోయినా మైనింగ్ నిర్వహణ కొనసాగుతుందంటే ఏమనుకోవాలని పర్యావరణ ప్రేమికులు అంటున్నారు. గ్రామస్తులు ఇప్పటికీ ఎన్నోసార్లు ఆందోళన చేపట్టిన ఫలితం శూన్యం. తాజాగా కూడా గ్రామస్తులందరూ ఆందోళన చేపట్టి తమ నిరసనను తెలియజేశారు. ఈ మైనింగ్ వల్ల తమ గ్రామం పూర్తిగా ఉనికి కోల్పోతుందని ఆందోళన చెందుతున్నారు.

ఆందోళన నిర్వహిస్తున్న గ్రామస్తులు

పశువుల మేతకు ఎక్కడికెళ్లాలి..
సుబ్బమ్మ, తూర్పు రొంపి దొడ్ల

పాడిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాము. గ్రామ సమీపంలో ఉన్న మేత పోరంబోకు భూమిలో మేత మేపుకొని పక్కనే ఉన్న ఉప్పువాగులో నీరు తాపుకొని పశువుల పాలను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాము. ఇప్పుడు మైనింగ్‌కు అనుమతిస్తే పశువులు ఎక్కడికి పోవాలి.. ఎక్కడ మేయాలి.

రాత్రిపూట బెదిరింపు కాల్స్ వస్తున్నాయి...
మల్లంపాటి రఘురామ నాయుడు

తూర్పు రొంపిదొడ్ల గ్రామం

కొంతమంది మైనింగ్‌కు సంబంధించిన వ్యక్తులు రాత్రిళ్లు ఫోన్లు చేసి తమను బెదిరి స్తున్నారు. అందుకు సంబంధించి అధికారులకు తెలియపరిచిన పట్టించుకోవడం లేదు.

మైనింగ్ ఆపకుంటే.. ఊరు వదిలిపెట్టి వెళ్లాల్సిందే...
మల్లంపాటి రవికుమార్, తూర్పు రొంపి దొడ్ల

మా గ్రామంలో తెల్లరాయి మైనింగ్ ఆపకుంటే మేమంతా ఊరు వదిలిపెట్టి వెళ్లాల్సిందే. మైనింగ్ ప్రదేశంలో చుట్టుపక్కల పొలాలు ఉన్నాయి. గ్రామంలో ఎక్కువ మంది వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పొలాల మధ్య మైనింగ్ వారు మైనింగ్ పనులు చేస్తే తినడానికి తిండి కూడా లేక ఊరు వదిలి పోవడమే దిక్కు. సంబంధిత అధికారులు స్పందించి మైనింగ్‌ను ఆపాలి.

నెల్లూరులో కమ్యూనిస్టులది ఘనమైన చరిత్ర..

- ప్రజాప్రతినిధులుగా ప్రత్యేక గుర్తింపు
- ఎంఎల్ఎగా రెండుసార్లు 'జక్కా' విశిష్ట సేవలు
- సిపిఎం మహాసభల ప్రత్యేకం

నెల్లూరులో కమ్యూనిస్టులది ఘనమైన చరిత్ర. నేటితరం ఓట్లు, సీట్లు, నోట్లు అంటూ రాజకీయాలు చేస్తున్న పరిస్థితుల్లోనూ నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు ఎంపిగానూ, ఎంఎల్ఎలుగానూ ఎన్నికై ప్రజలకు ప్రజాపాలన ఎలా ఉంటుందో చూపించారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ భాగస్వాములు అయ్యారు. అనంతరం కాంగ్రెస్ హత్యారాజకీయాలు.. బిజెపి ఆరాచకాలు.. టిడిపి నిరంకుశ పాలన.. వైసిపి ప్రజావ్యతిరేక విధానాలపై అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ.. ప్రజల తరపున పోరాటం చేసేది ఎర్రజెండా మాత్రమే. ఇది చరిత్ర చెబుతోన్న పాఠం.. దాడులు.. లాఠీ ఛార్జీలు.. అక్రమ కేసులు, జైలు జీవితాలు.. ఏ ఒక్కదానికీ బెదరక.. జడవక.. తాము సైతం అంటూ యుద్ధ రంగంలో పనిచేశారు. అంతటి ఘనమైన చరిత్ర నెల్లూరు కమ్యూనిస్టుల సొంతం. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతోన్న వేళ ఒక్కసారి ఆ ఉద్యమ చరిత్రలను తెలుసుకుందాం..

పుచ్చలపల్లి సుందరయ్య

జక్కా వెంకయ్య

బస్వారెడ్డి శంకరయ్య

పి.మధు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరులో ఎర్రజెండాకు ఎంతో చరిత్ర ఉంది. ఒకప్పుడు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల భాష, నడవడిక.. ప్రజాసేవ.. అంకితభారం.. నిరాడంబరత.. చూసి ముక్కున వేలేసుకునే వారంటే అతియశయోక్తి కాదు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ శిఖరం పుచ్చలపల్లి సుందరయ్య ఇంట గెలిచి రచ్చ గెలిచారు. విడవలూరు మండలం, అలగానిపాడులో జన్మించారు. 1953లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ నుంచి 42మంది ఎంఎల్ఎలుగా ఎన్నికయ్యారు. రాజ్యసభ సభ్యునిగా తొలిప్రతిపక్ష నేతగా పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. దేశ చరిత్రలో పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లిన ఒకేఒక నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్యగా ఇప్పటికీ రికార్డు ఉంది. రాష్ట్ర విభజన తరువాత విజయవాడ సమీపంలోని గన్నవరం నియోజకవర్గం నుండి ఎంఎల్ఎగా విజయం సాధించారు. గన్నవరం నుంచి పుచ్చలపల్లి సుందరయ్య 1955, 1962, 1978 మూడుసార్లు ఎంఎల్ఎగా ఘన విజయం సాధించారు. ఒక ప్రజాప్రతినిధి ఎలా ఉండాలో సుందరయ్య చూపించారు. 1952 అసెంబ్లీ ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గం నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా బసవారెడ్డి శంకరయ్య విజయం సాదించారు. 1955 బుచ్చిరెడ్డిపాళెం నియోజకవర్గం నుండి ద్వితీయ సభ్యులుగా స్వర్ణ వేమయ్య, బస్వారెడ్డి శంకరయ్యలు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులపై ఘన విజయం సాధించారు. కోవూరు నియోజక వర్గంలో జక్కా వెంకయ్య, జొన్న కోటయ్య కమ్యూనిస్టుపార్టీ తరపున పోటీచేశారు. 1952 నుంచి నెల్లూరు నగరంలో 1955లో పి.వి.సి.రెడ్డి, 1967లో ఎన్.వెంకటకృష్ణయ్య, 1972లో ఎం.అర్లప్ప, 1962లో పి.రామ కోటయ్య కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేశారు. సర్వేపల్లి నియోజకవర్గం నుంచి కమ్యూనిస్టు అభ్యర్థిగా 1957లో స్వర్ణ వేమయ్య ఎంఎల్ఎగా గెలిచారు. అల్లూరు నియోజకవర్గం నుంచి 1985, 1994లో రెండుసార్లు జక్కా వెంకయ్య ఎంఎల్ఎగా విజయం సాధించారు. రెండు దఫాలు జిల్లాలోని రైతాంగం, వ్యవసాయ సమస్యలు, ప్రజాసమస్యలపై జక్కా వెంకయ్య తనదైన ముద్రవేశారు. గూడూరు నియోజకవర్గం లోనూ కమ్యూనిస్టు లకు ఘనమైన చరిత్ర. 1955 ఎన్నికల్లో సిసి సుబ్బయ్య, కె.ముని స్వామి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులుగా పోటీ చేశారు. వెంకటగిరి నియోకవర్గం నుంచి 1955లో కమ్యూనిస్టు పార్టీ నుంచి జి.రామయ్య, ఎ.ఈశ్వరయ్య పోటీ చేసి మంచి ఓటింగ్ సాధించారు. ఉదయగిరి నియోజక వర్గం నుంచి 1955లో కెజి రెడ్డి, 1962లో ఎస్‌పి రెడ్డి కమ్యూనిస్టు పార్టీ నుంచి పోటీచేసి గణనీయమైన ఓటింగ్ పొందారు. రాపూరు నియోజవర్గం లోనూ కమ్యూనిస్టుల హవా కనిపించింది. 1952లో జి.రమణయ్య పోటీచేశారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకర్గం నుంచి సిపిఎం పోటీలో నిలిచింది. 1977, 1980, 1996, 2004 టిపి భానురాజు నాలుగు సార్లు పోటీ చేశారు. మంచి ఓట్లు పొందారు. 1998 ఉప ఎన్నికల్లో బూదూరు స్వర్ణలత పోటీ చేశారు. 2012, 2019లో చంద్ర రాజగోపాల్ సిపిఎం తరపున పోటీ చేశారు. ఉద్యమాన్ని ప్రతిభింభించేలా ఓట్లు పొందారు. కనుపర్తిపాడులో జన్మించి ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన పి.మధు సిపిఎం రాజ్యసభ సభ్యునిగా ప్రాతినిత్యం వహించారు. గెలుపు ఓటములు, అటుంచి ప్రజల తరపున పోరాటాలు నిర్వహించారు.

నోట్లు..ఓట్లు..సీట్లు..కు భిన్నంగా...!

రాజకీయాలంటే నోట్లు...ఓట్లు...సీట్లు.. అన్నదానికి భిన్నంగా కమ్యూనిస్టులు ప్రజలకు అప్పుడు, ఇప్పుడు సేవ చేస్తున్నారు. 1952-83 మధ్య కాలంలో రాష్ట్రంలో ప్రజలు కమ్యూనిస్టులకు చట్టసభల్లో ప్రత్యేకస్థానం కల్పించారు. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా కమ్యూనిస్టులు ఎంఎల్ఎలుగా గెలిచారు. రానురాను రాజకీయాలు అవినీతి, అక్రమాలు, అరాచకాలు, అధికారం, డబ్బు చుట్టు తిరుగుతున్నా కమ్యూనిస్టులు మాత్రమే ప్రజల చుట్టూ తిరుగుతున్నారు. అప్పుడప్పుడు ఎన్నికల్లో పోటీచేస్తూ సమకాలిన రాజకీయాల్లో కమ్యూనిస్టుల ప్రత్యేకతను ప్రజలకు చూపుతున్నారు. డబ్బు లేని రాజకీయాల ఎలా ఉంటాయో చేసి చూపుతున్నారు. ఇటీవల కాలంలో అధికారం కోల్పోయిన తరువాత ప్రజలను మరిచిపోయిన పార్టీలున్నాయి. దాంతో సంబందం లేకుండా ప్రజలు ఏ కష్టంతో ఉన్నా తామున్నామంటూ ఎర్రజెండా చేతబూని సిపిఎం నాయకులు, కార్యకర్తలు జిల్లాలో చేస్తున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. నెల్లూరులో జరుగుతోన్న రాష్ట్ర మహాసభలు సింహపురిలో సిపిఎం ఎదుగుదలకు మరింత ఉత్సాహం. ఊపు ఇస్తుందని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు భావిస్తున్నారు.

సిపిఎం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా శుక్రవారం పట్టణంలో సిపిఎం కార్యాలయం వద్ద పార్టీ జెండాను పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం జెండా పేదలకు ప్రజా పోరాటాలకు ఎర్రజెండా అండగా ఉందన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో పరిపాలించే పార్టీలు ప్రజలు కొనితినే అన్నిరకాల వస్తువుల రేట్లు, కరెంటు ఛార్జీలు, బస్సు ఛార్జీలు ఇంకా అనేక రకాలుగా ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నాయన్నారు. అందువలన పేదలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగు పడటం లేదని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు సమస్యలను పరి పాలించే ప్రభుత్వాలు పరిష్కరించడంలో విఫలమవుతున్నాయన్నారు. ప్రజలకు ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వాలు అమలు చేయకుండా మతాల పేరుతో ముందుకు సాగుతున్నాయన్నారు. రాబోవు రోజులలో ప్రజలు ఐక్యమై, సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని ప్రజాకార్మిక పోరాటాలకు సిపిఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పోరాటాల ద్వారానే మతాల పేరుతో పరిపాలన సాగిస్తున్న పార్టీలకు ప్రజలు పోరాటాల ద్వారానే తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం చేసే పోరాటాల్లో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు

జెండా ఆవిష్కరిస్తున్న సిపిఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య

ఎస్.వెంకయ్య మాట్లాడుతూ రాష్ట్ర 27వ మహాసభలు నెల్లూరు నగరంలో జరగడం మంచి పరిణామమన్నారు. మహానీయులు పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య మరికొందరు జన్మించిన నెల్లూరు జిల్లాలో నెల్లూరు నగరంలో ఈ సభలు జరగడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ సభలను జయప్రదం చేసేందుకు ప్రజలు తోడ్పడాలని మూడో తేదీన విఆర్‌సి గ్రౌండ్లో జరిగే బహిరంగ సభ ర్యాలీలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, నాయకులు వి.బాబురావు, చెన్నయ్య, కె.జాన్, కె.నారాయణ, రాధాకృష్ణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్.డబ్ల్యు.ఎఫ్. నిరసన

ప్రజాశక్తి-కావలి

ఎ.పి.ఎస్. ఆర్.టి.సి.లో పెండింగ్లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, విద్యుత్ బస్సుల నిర్వహణ కోరుతూ, ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కావలి డిపోలో ఎస్.డబ్ల్యు.ఎఫ్. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ బస్సుల నిర్వహణ గురించి ఎపిపిటిడి ఉద్యోగులకు గేట్‌మీటింగ్ ద్వారా వివరించారు. విద్యుత్ బస్సుల నిర్వహణ ఎపిఎస్ ఆర్‌టిసికి అప్పగించాలన్నారు. ఆర్‌టిసికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపిటల్ కాంట్రిబ్యూషన్ ఇవ్వాలన్నారు. ఆర్‌టిసిని విస్తరించి, బలోపేతం చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అధికారులకు మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు డి.ఆర్.రెడ్డి, సిహెచ్. వెంకటేశ్వర్లు, కోశాధికారి మధు, కమిటీ సభ్యులు జె.మల్లికార్జున, టి.రోశయ్య, ఎస్.కె.జి.ఎ. బాషా, వి వి రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెమోంటోలు అందజేస్తున్న దృశ్యం

విద్యతోనే అభివృద్ధి సాధ్యం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మనిషి మనుగడ సాధించి అభివృద్ధి చెందాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుందని ఆత్మకూరు సిఐ గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని బిఎస్ఆర్, జూనియర్ కళాశాల, రెయిన్బో పాఠశాలలో అపస్మా ఆధ్వర్యంలో 78మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఈ పరీక్షలో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి, మెమోంటో, సర్టిఫికెట్, మెడల్ బహూకరించారు. కార్యక్రమంలో ఎంఎంటిఎస్ఇ కన్వీనర్ రమణ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి, జిల్లా సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ ప్రెసిడెంట్ కోటేశ్వర్ రెడ్డి, సెక్రటరీ మల్లికార్జున్ నాయుడు, ట్రెజరర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర అపస్మా స్కూల్ కరస్పాండెంట్, మిత్రులు పాల్గొన్నారు.

స్కూల్ ప్రహరీ బయట పొలాల్లో ఉన్న కొండ చిలువ

విద్యార్థులకు భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి విద్యార్థుల తల్లిదండ్రులు రైతులు ప్రధానోపాధ్యాయులు నాయబ్‌కు విషసర్పాల ప్రాణ భయం నుండి కాపాడాలని కోరారు. శుక్రవారం బిజ్జంపల్లి ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ అవతలి వైపు పొలాలలో భారీ కొండచిలువ కలకలం రేపడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారన్నారు. ఈ సంఘటన పాఠశాల ప్రహరీ గోడకు అవతలి వైపు ఆనుకుని ఉన్న పొలాల్లో భారీ కొండ చిలువ వరికోత మిషన్‌లో ఇరుక్కుని పోయి ఉండగా రైతులు గమనించారని కావున బిజ్జంపల్లి విద్యార్థుల రక్షణ, సౌకర్యార్థం ప్రహరీగోడ ఎత్తును పెంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు రైతులు ప్రధానోపాధ్యాయులు షేక్.నాయబ్‌ను కోరారు.

గురుకుల పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలకు సంబంధించి సమగ్రశిక్ష, పిఎం పోషణకు సంబంధించి సామాజిక తనిఖీలను సామాజిక తనిఖీ రిసోర్స్ అధికారులు ఎ.లక్ష్మన్న, జి.సంజయ్ కుమార్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలను మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, టాయిలెట్స్ పరిశుభ్రత, నీటి సరఫరా, రికార్డుల పరిశీలన, మధ్యాహ్న భోజన నాణ్యత, అంశాలకు సంబంధించి సామాజిక తనిఖీ చేశామని తెలిపారు. స్కూల్లోని పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, స్కూల్ కమిటీ సభ్యులతో, మాట్లాడారు. పాఠశాల ఆవరణంలోనే అందరి సమక్షంలో సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.పద్మావతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఒ రాజ్యలక్ష్మీ

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని మైపాడు గిరిజన కాలనీలో బాల్య వివాహాల నివారణపై శుక్రవారం సిడిపిఒ రాజలక్ష్మి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథులుగా పాల్గొని బాల్య వివాహాలపై, చట్టాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలకి 18 సంవత్సరాల నిండే వరకు వివాహం చేయడం నేరమన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని సూచించారు. గ్రామంలో కిశోరి వికాసం కార్యక్రమంలో బాలికలను గ్రూపుగా ఏర్పాటు చేసి బాల్య వివాహాలు జరిగే సమయంలో తమకు సమాచారం ఇచ్చి బాల్యవివాహాలు అరికట్టేందుకు సహాయ పడాలన్నారు. అదేవిధంగా చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల అమ్మాయిలకు కలిగే నష్టాలు గురించి ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యల గురించి కూలంకుషంగా వివరించారు. అమ్మాయిలు చదువుకొని ఆర్థికంగా ఎదగాలని పెళ్లి వయసు వచ్చేవరకు పెళ్లి చేసుకోకుండా చదువుకొని కొనసాగించాలని తెలియజేశారు. బాల్యవివాహ నిరోధక చట్టం గురించి, సఖి సెంటర్ గురించి, చైల్డ్ హెల్ప్‌లైన్ గురించి అవగాహన కలిగించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, హెల్త్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ గర్భిణులు, తల్లులు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అకతాయిల అకృత్యాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో రాత్రి సమయాల్లో మద్యం సేవిస్తూ వికృతి చేష్టలు చేస్తున్నారని స్కూలు ప్రధానోపాధ్యాయులు, స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూలు ప్రధానోపాధ్యాయులు తబితారాణి మాట్లాడుతూ పాఠశాల తెరిచే సమయానికి స్కూలు గేటు తాళాలు పగలగొట్టి ఉన్నారని, స్కూల్ బిల్డింగ్ పైన మద్యం సేవించిన బాటిళ్లు ఉన్నాయని, ఇది కొందరి ఆకతాయిల పని అని తెలియజేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ఎస్ఐ సైదులుకు, ఎంఇఒ సాయిప్రసాద్‌కు వినయ పూర్వక అర్జీని సమర్పించినట్లు తెలిపారు. మళ్లీ పునరావృతం కాకుండా, రాత్రి సమయంలో నిఘా ఏర్పాటు చేయాలని తెలిపామన్నారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చిలకపాటి కృష్ణకుమారి, ఉపాధ్యాయులు ఎమ్‌డి రెహమాన్, మోహన్ తదితరులు ఉన్నారు.

బాలికల సమగ్రాభివృద్ధికి దోహదపడాలి

మాట్లాడుతున్న ఖాదర్‌వల్లీ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

బాలికలపై కొనసాగుతున్న వివక్షను తొలగించి వారి సమగ్రాభివృద్ధే లక్ష్యంగా చూడాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఖాదరవల్లీ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని ఎపిఆర్‌జిఎస్ ప్రాంగణంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాదర్ వలీ మాట్లాడుతూ దేశంలో బాలికల సమగ్ర అభివృద్ధికి గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ మిషన్ పేరుతో కేంద్రం ఓ కార్యక్రమం తెచ్చిందని, బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తుందని, వాటిల్లో భాగంగానే ప్రతియేటా జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నార న్నారు. సమాజంలో బాలికల సంరక్షణ వాళ్ళ హక్కులు ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగు దల అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారని తెలిపారు. అక్షరాస్యత కూడా పురుషులలో 80శాతం ఉండగా మహిళలలో 70శాతం మాత్రమే ఉందన్నారు. మూఢనమ్మకాల వల్ల వరకట్నం సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యల వల్ల ఆడపిల్లలను కనడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారని తెలిపారు. బాలికలకు తమ హక్కులపై అవగాహన కల్పించడానికి లింగ వివక్షను రూపుమాప డానికి మహిళ సాధికారత కోసం పోరాటం అనేవి బాలికల దినోత్సవం లక్ష్యాలుగా ఉన్నా యని, మరోవైపు బాలికలపై నానాటికి లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని బాలిక సాధికారత వస్తేనే మహిళ సాధికారత వస్తుంద న్నారు. అందుకు విద్యే ఏకైక మార్గమని, ఆ మేరకు బాల్యవివాహాలు నియంత్రించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అస్మా, జిల్లా టివి కంట్రోలర్ శ్రావణ్, ఎంపిహెచ్ఇఒ సుధాకర్, ప్రిన్సిపల్ కామేశ్వరీ, ఉపాధ్యాయులు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఎల్ఆర్‌పల్లిలో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి 1, 2 అంగన్‌వాడీ సెంటర్ల కార్యకర్తలు ఆర్.సుప్రజ, షేక్.షకీలా ఘనంగా జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిడిపిఒ, సూపర్‌వైజర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించా మన్నారు. శుక్రవారం పట్టణంలోని దిశా చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్ హెచ్‌ఎం వాణి సుభాష్ బాబు, ఆయా వెంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో...

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట గ్రామ పంచాయతీలోని మజారా గ్రామమైన గండువారిపల్లిఓని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ మంజులమ్మ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ బాలికలను ఉద్దేశించి, భారతదేశంలో నేటి సమాజంలో ఎదుర్కొంటున్న, బాల్యవివాహాలు, చట్టపరమైన హక్కులు, పోషకాహారం, విద్య, వైద్య సంరక్షణ, రక్షణ గౌరవం లాంటి సమస్యలపై అవగాహనను పెంపొందించడం లాంటి విషయాలను విద్యార్థినులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.శ్రీలక్ష్మమ్మ, ఉపాధ్యాయ, ఉపాధ్యయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : మహిళలు, చిన్నారులపై లింగ బేధం లేకుండా విద్యలో రాణించాలని జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం సభ్యులు తెలిపారు. శుక్రవారం స్థానిక నాగులబావి వీధి రేడియన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (జిఐఒ) జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఉదయగిరి శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థిని తల్లిదండ్రులు మహిళా విద్యార్థులకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం బాలికా సంరక్షణ మెలుకొలుపు వంటి అంశాలు మహిళా విభాగం బాధ్యులపై షేక్ అల్సానియా అవగాహన కల్పించి ముఖ్యంగా జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో బాలికలు అభద్రతా భావంతో పెరుగుతున్నట్లు వార్తలు వింటున్నా మని, అలా జరగడం జీవించే హక్కుకు భంగం కలిగించినట్లే అని అన్నారు. నేటి యువతరం వల్ల బాలికలు అభద్రతాభావంతో ఉండడం పోయి ఆ యువతరమే వారికి బాలికలను రక్షణ కల్పించే బాధ్యతను తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఈ విషయంపై ఖురాన్ బోధనలు ప్రవక్త ప్రవచనాలు ఎంతో ఉపకరిస్తాయ న్నారు. లింగ వివక్షత నేరమని భ్రూణహత్యలు మహాపాపమని బాలికలకు మంచి విద్యాబుద్ధులు ఉన్నత విద్యా నేర్పడం ప్రతి తల్లిదండ్రుల కర్తవ్యమన్నారు. వారు నైతికంగా ఎదిగి మంచి సమాజాన్ని నిర్మించడానికి శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఆడపిల్లని వివక్ష లేకుండా పెంచి ప్రేమానురాగాలతో వారిని పెద్ద చేసి వారికి మంచి వ్యక్తితో వివాహం చేయడం గౌరవం లభిస్తుందని అనేక విషయాలు గుర్తించుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్ర మంలో విద్యార్థినులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఎస్‌విపాలెం పంచాయతీలో ఉన్న మండల ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని శు క్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ సుదర్శన్ నిర్వహించారు. ఈ మేరకు ఆయన ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు జి సుభాషిణి, డి పుష్పలత, టి శిరీష, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కామిరెడ్డిపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పి.వసుంధర దేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సమాజంలో బాలికలు ఉన్నత స్థాయికి చేరాలంటే చేపట్టాల్సిన కార్యక్రమాలు, చదువులో చూపాల్సిన శ్రద్ధ గురించి, సూచనలు వివరించారు. మండల విద్యాశాఖ అధికారి-2 ప్రభాకర్ రెడ్డి అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో బాలికలు మెలగాల్సిన తీరు గురించి విద్యార్థులకు మంచి సూచనలు చేశారు. కార్యక్రమానికి పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు షేక్ హజరత్, కె.వెంకట రమణమ్మ, పి.భారతి, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు, విద్యార్థులు అందరూ పాల్గొ న్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయు లు హాజరు వివరాలు, మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

దుత్తలూరులో..

ప్రజాశక్తి-దుత్తలూరు : అంతర్జాతీయ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శు క్రవారం ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి వెంకట్రావు, సబ్ ఇన్స్పెక్టర్ పి.ఆదిలక్ష్మి నందిపాడు కేజీబీవీ స్కూల్‌ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికల హక్కులను, చదువు ప్రాముఖ్యతను, బాల్యవివాహాల నిర్మూలన గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఫ్రూట్స్ మరియు స్వీట్‌లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆంజనీదేవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఐ కె.శ్రీనివాస రావు, నందవరం ఆదర్శ పాఠశాలలో ఎంఇఒ-2 ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్య, పోషకాహారం, బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం వంటి సమస్యలపై వారికి అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా యాక్టివిటీస్, వారి సమస్యలపై పోలీసు హెల్ప్ లైన్‌కు సమాచారం అందించడంపై ఆయన వివరించారు. విద్యార్థులకు ఎల్లవేళలా పోలీసు రక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, సచివాలయ మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వీర్లగుడిపాడు గ్రామ సర్పంచ్ చెంచురత్నం నాయుడు శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాల వద్దకు షుగర్ వ్యాధి పరీక్ష చేయించుకునేందుకు వెళ్లిన సర్పంచ్ చెంచురత్నం నాయుడు అదే హాస్పిటల్లో గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందారు. సర్పంచి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు టిడిపి నాయకులు సంతాపం తెలిపారు. సర్పంచ్ చెంచురత్నం నాయుడు మృతి సమాచారం తెలుసుకున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. చెంచురత్నం నాయుడు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చెంచురత్న మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. చెంచురత్న కుటుంబానికి తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. అదేవిధంగా చెంచు రత్నం నాయుడు మృతికి మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు కన్నబాబు విచారం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

26న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనంతసాగరం : ఇటీవల నూతనంగా ప్రారంభించిన జననీ ప్రజా వైద్యశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ జి.విద్యాసాగర్, డాక్టర్ ఇ.హేమలత తెలిపారు. యామిని న్యూరో కేర్ వారి ఎంతో అనుభవం గడించిన డాక్టర్ యామిని వారి విలువైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. పక్షవాతం మూర్ఛవ్యాధి తలనొప్పి మైగ్రేన్ తల తిరగడం మెడ నడుము నొప్పి వెన్నెపూస డిస్క్ సమస్యలు నరాల బలహీనత నీరసం కాళ్లు తిమ్మిర్లు మంటలు బిపి రక్తపోటు షుగరు విష జ్వరాలు ప్రత్యేకంగా చూసి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న డిఎస్పి

ఘరానా దొంగ అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో ఒక బంగారు నగర వ్యాపారిని నమ్మించి 660 గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకోని పారిపోయిన షేక్ జాకీర్ అనే ఘరానా దొంగను పోలీసులు అరెస్టు చేయడంతోపాటు చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నగరంలోని డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ చోరీకి సంబంధించిన వివరాలను నగర డిఎస్పి పి.సింధుప్రియ మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలాజీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో బంగారు నగలు తయారు చేసి విక్రయించే షేక్ ముజాఫర్ అనే వ్యాపారి ఓ వ్యక్తి తనను మోసం చేసి 660 గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకోని పారిపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.

ఈ సమాచారం తెలిసిన ఎస్పి జి.కృష్ణకాంత్ వెంటనే స్పందించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డిఎస్పి పర్యవేక్షణలో దర్యాప్తు ముమ్మరం చేశారన్నారు.ఈ నేపథ్యంలో నగరంలోని ఇరుగాళమ్మ గుడి ప్రాంతంలో పోలీసులకు అనుమానాస్పదంలో కనిపించిన షేక్ జాకీర్ అనే వ్యక్తిని విచారించగా అసలు వ్యవహారం బయట పడిందన్నారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.52 లక్షల విలువ చేసే 19 బంగారు నెక్లెస్‌లు, 6 బంగారు హారాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫిర్యాదు స్వీకరించిన కొద్ది గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతోపాటు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభను కనపరిచిన పోలీసు సిబ్బందిని ఎస్పి అభినందించారన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

డైరీ, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ మాస్ మీడియా అధికారుల అసోసియేషన్ కు సంబంధించిన 2025 వ సంవత్సరం డైరీ, టేబుల్ క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి సుజాత ఆవిష్కరించారు. శుక్రవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని డిఎంఅండ్‌హెచ్‌ఓ ఛాంబర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, డిపి ఎం ఓ డాక్టర్ రమేష్, డెమో కె కనకరత్నం, డిపిహెచ్‌ఎన్‌ఓ మంజుల, హెచ్ ఈ ఈ ఓ నరసింహారావు, ఎస్‌ఓ సహనా, డిపిఓ రమేష్, ఏఎస్‌ఓ రమేష్, ఎన్ హెచ్ ఎం ఏవో భాష, డిసిఎం సునీత తదితరులు పాల్గొన్నారు

కూరగాయల రైతులను వేధించొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని చుట్టప్రక్కల గ్రామాల నుంచి రైతులు తాము పండించిన కూరగాయలు, ఆకుకూరలను మద్రాస్టు బస్టాండ్ సమీపంలోని కోనేరు ప్రాంతంలో విక్రయించుకోని జీవిస్తుంటే ప్రస్తుత అధికారులు ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయాలని వేదింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ చర్యలను అధికారులు స్వస్తి పలకాలంటూ రైతులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఏసీ కూరగాయలు మార్కెట్ పరిధిలోని కోనేరు గుంటలో 500 కుటుంబాలు బతికే విధంగా ఆనం వివేకానంద రెడ్డి శాసనసభ్యులుగా వ్యవహరిస్తున్న సమయంలో ఉన్నప్పుడు చిన్న, సన్నకారు రైతులు , జిల్లాలోని చుట్టుపక్కల గ్రామాల నుండి ఆకుకూరలో కూరగాయలు విక్రయించేందుకు అవకాశం కల్పించారన్నారు. దీని వల్ల నగర ప్రజానీకం తాజాగా నగర పౌరులకు అమ్ముకునేందుకై అందుబాటులో కోనేరు గుంటలో కొట్టుల సైతం నిర్మించి ఒక్కొక్క రైతుకి ఒక్క కొట్టు కేటాయించి రోజుకు వారి నుంచి రూ.40లు వసూళ్లు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం సంబంధిత అధికారులు ఈ ప్రాంతంలో వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులను ఖాళీ చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి పేద రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు, ఇందుకూరుపేట, బుచ్చిరెడ్డి పాలెం, తోటపల్లిగూడూరు,సంగం ముత కూరు, సర్వేపల్లి, నెల్లూరురూరల్ మండలాల రైతులు ,సీఐటీయూ, రైతుసంగం నాయకులు గండవరపు శేషయ్య, బుజ్జియ్య, సురేష్, రమణ య్య,స ఎజాతమ్మ, వెంకమ్మ,వినయ్,పెంచలయ్య, వేణు ,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు

ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

సోలార్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు

ఇంటి పై కప్పుపై సోలార్ పథకం పెట్టుకుంటే ప్రభుత్వ సబ్సిడీతో పాటు నెల నెల విద్యుత్ ఛార్జీలు తగ్గించుకునే ఆమాశం ఉందని కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో క్రవారం మార్యమర్ విధరణపై అవగాహన నదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశాన్ని సోలార్ కరెంటు ద్వారా వినియోగదారులు పొందవచ్చెన్నారు. ముఖ్యంగా భవిష్యత్తు తరాలకు ఇంధనం మిణల్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారుఈ పథకం కింద ఒక కిలో వాట్ సోలార్ ప్యానెల్ పెట్టుకుంటే 30 వేలు, రెండు కిలో వాట్ పెట్టుకుంటే వేలు, మూడు కిలో వాట్ ప్యానెల్ పెట్టుకుంటే 78 వేలు ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తుందన్నారు. ఈ సోలార్ ప్యానెల్ ఒక కిలో వాట్కు 120 యూనిట్లు, రెండు కిలో వాట్లకు 240 యూనిట్లు, మూడు కిలో 300 యూనెల్లు ఉత్పత్తి జరుగుతుందన్నారు. వీటి వలన ఎక్కువ మొత్తంలో వచ్చే విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి పొందవచ్చున్నారు. ఈ సోలార్ ప్యానెల్స్ కోసం బ్యాంకులు 7.5 శాతం వడ్డీతో రుణాలు అందజేస్తుందన్నారు. మూడు కిలో వాట్ల సోలార్ ప్లాంట్ పెట్టడానికి సుమారు 2.10 లక్షలు ఖర్చు అవుతుందని అందులో వినియోగదారుడు 30 వేలు పెట్టుకుంటే మిగిలిన మొత్తానికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం పొందవచ్చున్నారు.. ప్రభుత్వం ఇస్తున్న ఈ మంచి అవకాశాన్ని విద్యుత్ వినియోగ దారులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏఈ గిరిధర్, గ్రామ దత్తత నాయకుడు టిడిపి సీనియర్ నేత తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, ఆదిశేషారెడ్డి, ఆదాని కంపెనీకి సంబంధించిన వెండర్స్, రైతులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు

విశాఖపట్నం జిల్లా చోడవరం లోని అంకుపల్లి లో ఈ నెల 25 వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరుగనున్న 71 వ అంతర్ జిల్లాల పురుషులు, మహిళల కబడ్డీ పోటీలకు జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు అసోసియేషన్ కార్యనిర్వాహకులు టి. లవకుమార్ శుక్రవారం తెలిపారు. ఎంపికైన జిల్లా పురుషుల జట్టు : డి. మునిచంద్ర (కెప్టెన్) సోమరాజుపల్లి, ఎన్. శ్రీధర్ (కోవూరు), ఎస్. యాకోబు (ముదివర్తి), ఆర్. సునీల్ (ముదివర్తి), పి. కమలాకర్ (సోమరాజుపల్లి) డి. శ్రీశాంత్ (సోమరాజుపల్లి) ఆర్. శ్రావణ్ (నెల్లూరు) డి. విష్ణు వర్ధన్ (విడవలూరు), జె. విజయ బాబు (కోవూరు), యు. శేషు, (కోవూరు) జి. జస్వంత్ (చెర్లోపాలెం), టీమ్ మేనేజర్ గా సి హెచ్ హర్ష వర్ధన్. కోచ్ గా నరేష్ మహిళా జట్టు : ఎస్. మేరీ ఫ్లారెన్స్ (కెప్టెన్) రామచంద్రపురం, ఐ. తులసి (నెల్లూరు), ఐ. మధు లత (శ్రీనివాస సత్రం), జి. ప్రసన్న (కమ్మపల్లి), వి. ఉమా భారతి (ముత్తుకూరు)కె. ప్రవల్లిక (పాత కడ పాలెం), వి. రోహిణి (కరేడు), బి. శుభ కేషిత (నెల్లూరు) ఎం. ప్రవల్లిక (నెల్లూరు) వి. అలేఖ్య (కరేడు) బి. వర్షిత (కరేడు) టీమ్ మేనేజర్ గా ఎన్. వైష్ణవి వ్యవహరిస్తారని తెలిపారు. స్థానిక ఎన్ జి ఓ హోమ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమం లో జిల్లా అసోసియేషన్ కార్యదర్శి జె. విజయానందం, వైస్ ప్రెసిడెంట్ పి. డేవిడ్ జాన్సన్,కె. కొండల రావు, ఎ. సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ఓ కానిస్టేబుల్ మృతదేహం జొన్నవాడ గ్రామంలో పెన్నా నది సమీపంలో లభ్యమైంది. బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి దేవస్థానం పెన్నా నది ఒడ్డున శుక్రవారం మృతదేహం ఉండడం గమనించిన భక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకున్నారు స్థానిక పోలీసుల సమాచారం మేరకు అల్లూరు మండలం నార్త్ ఆములూరు గ్రామానికి చెందిన గుంజి మురళి ఫైర్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ గా గుర్తించారు . గతంలో కావలి ఫైర్ స్టేషన్ లో పనిచేస్తూ 2023లో కోటకు బదిలీ అయ్యాడు. కొంతకాలంగా విధులకు వెళ్లకుండా ఉండడంతో సస్పెండ్ చేయడం జరిగింది. అప్పటినుండి జొన్నవాడ దేవస్థాన పరిసరాల ప్రాంతాలలో తిరుగుతున్నట్లు స్థానికుల సమాచారం. ఈ క్రమంలో ఉదయాన్నే అమ్మవారికి నీళ్ల తెచ్చే పెన్నా నదికి వెళ్లే మార్గంలో మెట్లపై పడి ఉన్న మతదేహాన్ని గమనించిన భక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలాన్ని చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బుచ్చిరెడ్డిపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ం

గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు :కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాల విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో అనంతపూర్ జేఎన్టీయూ పరిధిలో జరిగిన సౌత్ జోన్.ఆలిండియా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో వివిధ క్రీడాంశాలలో 9 మంది విద్యార్థులు తమ సత్తా చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్ర వారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడా రంగంలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా తమ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలికి తీసి కేవలం సాంకేతిక శాస్త్ర భోదనే కాకుండా సాంస్కృతిక క్రీడాంశాల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. క కాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సివిల్ విద్యార్థి వి. సునీల్, సీఎస్ఈ ఫైనల్ విద్యార్థి వెంకటేశ్వర్లు, తతీయ సంవత్సరం సీఎస్ఈ విద్యార్థి యశ్వంత్‌రెడ్డి వాలీబాల్, రాఘవర్షిణి చెస్లోనూ, జితేంద్ర జలశ్రీ వాలీబాల్లోనూ, సుజిత్, అభిరామ్, సాత్విక్ పెన్యాక్ సిరాటల్లోనూ ఎంపికయ్యారని తెలియజేశారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

నూతన బ్రేకర్ ఏర్పాటు

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు మండలం, వేగూరు గ్రామంలోని సబ్ స్టేషన్లో గత సంవత్సరం నుంచి వడ్డిపాలెంకు సంబంధించిన ఫీడర్ పూర్తిగా మరమ్మతులకు గురైంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ వినియోగ దారులు ఈ కారణంగా అనేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ఈ మేరకు శుక్ర వారం పాత 11 కేవీ వడ్డిపాలెం ఫీడర్ బ్రేకర్ను తీసివేసి నూతన బ్రేకర్ను ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంత రైతులు ట్రాన్స్కో అధికారులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ డిప్యూటీ ఈఈ కేవీ పవన్కుమార్, కోవూరు ఈఈ కె. రమేష్ చౌదరి, కోవూరు డిప్యూటీ ఈఈ కె. మధుసూదన్ రెడ్డి, ఇనమడుగు ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీరు కె. రమేష్బాబు, ప్రొటెక్షన్ ఏఈ సుబ్రహ్మణ్యం ట్రాన్స్కో సిబ్బంది. ఉన్నారు.

వ్యాధుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక పొదలకూరు రోడ్డు ప్రాంతంలోని జెవిఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు ప్రాంతాల్లో కీటక జనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జిల్లా సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు ఫ్రైడే డ్రైడే కీటకజనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమా లను పరిశీలించారు. పొదలకూరు రోడ్డు లోని జెవిఆర్ కాలనీ పట్టణ ఆరోగ్యకేంద్రంలోని లెకేవ్యూ కాలనీ 13వ వీధిలో చికున్‌గున్యా అనుమానిత కేసును సందర్శించారు. ఆ ప్రాంతం లో ఇంటింటిని సందర్శించి లార్వా సర్వే, ఫీవర్‌సర్వే, పిడిపి వర్క్ ఏఎల్ఓ కార్యకలాపాలు, డ్రైడే ఫీల్డ్ వెరిఫికేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. ఎస్‌యుఒ ఓ.జయరాం, సిహెచ్.వి.రామారావు, హెల్త్ అసిస్టెంట్ వి.నందకుమార్ ఉన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి-నెల్లూరు :బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తూ వీధులను గార్బేజ్ పాయింట్లుగా మారుస్తున్న స్థానికులను గుర్తించి వారికి జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా స్థానిక 4 వ డివిజన్ లో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా అవుతున్న నీటి స్థాయిని పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను జంగల్ క్లియరెన్స్ చేయించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఖాళీ స్థలాల పన్నులను యజమానులకు అందించాలని, పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక డివిజన్లోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును, ప్రాథమిక పాఠశాలను కమిషనర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పాల్గొన్నారు.

పక్కాగా సర్వే చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ఎన్‌సిడి సిడి (నాన్ కమ్యూనికబుల్ డిసీజ్, కమ్యూనికబుల్ డిసిజ్)3.ఒ సర్వేని పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్‌సిడి సిడి నోడల్ అధికారిణి డాక్టరు ఆర్ శ్యామల పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఎన్‌సిడి సిడి 3.ఒ సర్వేకు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమె వైద్యాధి కారులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్‌సిడి సిడి 3.ఒ సర్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఏఎన్‌ఎం,ఆశ సిహెచ్‌ఓ ఒక టీం గా ఏర్పడి ప్రతిరోజు తప్పనిసరిగా ఐదు ఇల్లు సర్వే పూర్తి చేయాలని, ఆయా ఇళ్లల్లో 18 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా పరీక్ష చేయవలెను అని వైద్యాధికారులు ఆదేశించారు. రాష్ట్ర ఎన్‌సిడి,సిడి కన్సల్టెంట్ రాజ్ కుమార్ , డబ్ల్యూహెచ్‌ఓ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్, డిస్టిక్ ప్రోగ్రాం అసోసియేట్ డాక్టర్ వాసవి, అదనప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాదరవల్లి తదిరులు ఉన్నారు.

మార్కెట్ యార్డులో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ యార్డ్ అధికారులతో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం సమీక్ష నిర్వహించారు.ఎంఎల్‌ఎ ఇంటూరి ముందుగా వ్యవసాయ మార్కె టింగ్ యార్డు ప్రాంతాన్ని పరి శీలిం చారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను పరి శీలించి అక్కడ ఉన్న అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎంసీ సెక్రెటరీ రామాం జనేయులు, అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఇంచార్జ్ గీత ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కందుకూరు

సిపిఎం రాష్ట్ర మహాసభలు నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కందుకూరు సుందరయ్య నగర్ ప్రాంతానికి శుక్రవారం వచ్చారు. ఆ ప్రాంత వాసులతోటి మాట్లాడటం జరిగింది. రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని అక్కడవున్న ప్రజలతో మాల్లాడుతూ కోరారు.సుందరయ్య నగర్ లో నివాసం ఉంటున్న సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్.కె మల్లిక ఇంట్లో భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ఎం మోహన్ రావు, కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్ఐ గౌస్ ,గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవిబి కుమార్ ,కందుకూరు పట్టణ కమిటీ సభ్యులు ఎస్కే మున్వర్ సుల్తానా ,ఎస్.కె మల్లిక ,ఎం పద్మ ,ఎస్ పవన్ కుమార్, డిఎం రాయుడు ,బి ధనలక్ష్మి ,ఎస్ కే సల్మా, బండి మరియమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

నెల్లూరు నగరంలో వచ్చేనెల ఒకటి రెండు మూడవ తేదీలలో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు భారీ ఎత్తున జనాలు తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ చెప్పారు. ఆయన శుక్రవారం కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెం లోని కోవూరు మార్కెటింగ్ సొసైటీ గోదాంలో నిర్వహించిన సిఐటియు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అందరూ కలిసి సమిష్టిగా పోరాటాలు చేస్తేనే హక్కులు సాధించుకోగలమన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రభుత్వ విధానాలు మారడం లేదన్నారు. ఈ విధానాలకు స్వస్తి చెప్పాలంటే ప్రజలందరూ కలిసి ప్రజా పోరాటాలు చేయాలన్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. ఉచితల పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తు యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫ్లమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గోని దయాకర్ మాట్లాడుతూ నార్త్ రాజుపాలెం లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పటివరకు ఒక్కరి కి కూడా ఇవ్వలేదు అన్నారు. గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలాల కొరకు ప్రజా పోరాటం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కే సురేష్, జిల్లా అధ్యక్షులు ఎన్ రాజా, సిఐటియు జిల్లా నాయకులు తలారి నరసింహులు, ఎన్ సురేషు, వెంకయ్య, ప్రసన్న, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో సిపిఎం మహాసభల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న నాయకులు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రచార జాతా

బుజబుజ నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు

ఫిబ్రవరి 1,2,3 తేదిలల్లో జరగనున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిస్తూ 5 రోజుల పాటు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రచార జాతా కార్యక్రమాలు శుక్రవారం రాత్రితో ముగిసాయి. సాంస్కృతిక ప్రచార జాతా ముగింపు రోజు నగరం, రూరల్ నియోజకవర్గాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రజానాట్యమండలి కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. నగర నియోజకవర్గం పరిధిలో , రూరల్ నియోజకవర్గ పరిధిలో ప్రజానాట్యమండలి కళాకారులు నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు స్థానిక సిపిఎం శాఖ సభ్యులు పూర్తి సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆద్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన పోరాటాలు, ఉద్యోగ, కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ఉద్యమాలు సాధించిన విజయాలను ప్రజలకు అర్ధమైయ్యే రీతిలో కళాకారులు గీతాలు ఆలపించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విజయ్‌కుమార్, గోపి, శంకరయ్య, ఎం.వి.రమణ, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య ఉన్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు : సిపిఎం రాష్ట్ర మహాసభలు 2025 ఫిబ్రవరి 1 ,2, 3 తేదీల్లో రూరల్ లోని మాగుంట లేఔట్ అనిల్ గార్డెన్‌లో జరగబోతున్నాయి. ఈమహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం జిల్లా కళాజాత నెల్లూరు రూరల్ లోనిడై కాస్ రోడ్ సెంటర్, కొత్తూరు రామకోటి నగర్ సెంటర్, బుజబుజ నెల్లూరు సెంటర్ ,అయ్యప్ప గుడి సెంటర్ ,ఆర్టిసి బస్టాండ్ సెంటర్, ఉమ్మారెడ్డి కుంట సెంటర్ తదితర ముఖ్యమైన సెంటర్లలో తిరిగి ప్రచారం చేయడం జరిగినది. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య జిల్లా కళాజాత ఇన్చార్జి ఎం. వి. రమన్ మాట్లాడారు. జాతాలో 32 వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్కే ఖలీల్, 31వ డివిజన్ శాఖకార్యదర్శి ఎం .సుధాకర్ , సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు బి. నాగేశ్వర్ రెడ్డి, 25వ డివిజన్ శాఖ కార్యదర్శి కరిపం కష్ణమూర్తి, 26వ డివిజన్ సిపిఎం సీనియర్ నాయకులు పి నరసింహారెడ్డి , నెల్లూరు ఆర్టీసీ ఆటో సిపిఎంశాఖ కార్యదర్శి కె .శ్యాంసన్ పాల్గొని మాట్లాడారు, కళాజాత కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్ రమణయ్య, ఎస్.కె బాజీ , సోమవరపు వెంకయ్య , కే .నర్సారెడ్డి , వెంకీ, సుబ్బయ్య పై అన్ని ఏరియాల్లో సిపిఎం,సిఐటియు, డివైఎఫ్ఐ ,మహిళా సంఘం తదితర ప్రజా సంఘాలనాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప గుడి సెంటర్‌లో..



డైకాస్ రోడ్డులో..

ఆర్‌టిసి వద్ద ప్రజానాట్య మండలి కళాకారుల ప్రచార